

2లో




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

గురువారం 12-2-2026 | పేజీలు : 10


3లో



# ఊహల పల్లకిలలో పార్టీలు

ఎవరిది ది మా వారికే,,

మూడు పార్టీలలో చైర్మన్ జోష్,,,,

,, ఇంటెలిజెన్స్ రిపోర్ట్స్ కూడా

ఖాదర్ చేయని పార్టీలు,,,,









# ప్రశాంతంగా పోలింగ్

## ఎన్నికల నియామలిని ఉల్లంఘించాడని వచ్చిన వార్తను ఖండించిన మాజీ మంత్రి



జహీరాబాద్, ఫిబ్రవరి 11( ప్రజా జ్యోతి న్యూస్) ఎన్నికల నియమావళి ని ఉల్లాంఘించానని ఒక ఛానల్ లో వచ్చిన వార్తను మాజీ మంత్రి ఎ చంద్ర శేఖర్ తీవ్రంగా ఖండించారు. తాను 25 సంవత్సరాల పాటు ఎమ్మెల్యే గా, రెండు సార్లు మంత్రి గా పని చేశానని, తనకు ఎన్నికల నియమావళి తెలుసనీ తెలిపారు.తాను కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జి గా పట్టణంలో పర్యటించి తమ పార్టీ నాయకుల ద్వారా ఆయా వార్డులలో ఎన్నికల సరళి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల పరిస్థితి ని తెలుసున్నానని అంతే తప్పా, ఎ పోలింగ్ బూత్ లోకి ప్రవేశించ లేదని స్పష్టం చేశారు. దీనికే తాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు దౌర్జన్యం చేసామని ఆ ఛానల్ ప్రసారం చేసిన కథనం లో పేర్కొనడం తగదని, రాజకీయ ప్రయోజనాల కోసం అలాంటి తప్పుడు వార్తలను ప్రసారం చేయడం వారి విజ్ఞతకు వదిలేస్తున్నానని అన్నారు.

## మెజారిటీ స్థానాలు గెలుచుకుంటాం -ధీమా వ్యక్తం చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు జగదీశ్వర్

**అందోలు, ఫిబ్రవరి11, (ప్రజాజ్యోతి):**ఆందోలు-జోగిపేట మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో తమ పార్టీ మెజారిటీ స్థానాలు గెలుచుకుంటుందని బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు జగదీశ్వర్ పాటిల్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో బుధవారం జరిగిన పోలింగ్ సరళిపై పార్టీ సీనియర్ నాయకులు జగదీశ్వర్ పాటిల్ మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని 20 వార్డులకు గాను తమ పార్టీ నుండి 14 వార్డులలో అభ్యర్థులను పోటీకి దింపినట్లు తెలిపారు. మరొకరిని సి ఫామ్ తో పోటీలో నిలిపామన్నారు. పేట లో పార్టీ అభ్యర్థుల ప్రచారం సందర్భంగా పట్టణ ప్రజల నుండి మంచి స్పందన లభించిందని అన్నారు. బిజెపి పార్టీ పట్ల పట్టణ ప్రజలు చూపిన ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ పార్టీ అభ్యర్థులకు పుర ఓటర్ల నుండి వచ్చిన స్పందన చూస్తుంటే తక్కువలో తక్కువ 8 నుండి 10 వార్డులను కైవసం చేసుకుంటామని రాష్ట్ర నాయకులు జగదీశ్వర్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించిన జిల్లా పార్టీ ఇన్చార్జులు, భూత్ ఇన్చార్జులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. మీడియా సమావేశంలో సీనియర్ నాయకులు రవిశంకర్, చంటి ప్రభువు, బస్వరాజ్, ఆంజనేయులు, మహేందర్, అశోక్, శివచందర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఏడుపాయల వనదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే



మెదక్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 11: ఏడుపాయల వన దుర్గ భవాని మాతను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ బుధవారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యేకు ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో నియోజకవర్గ ప్రజలు చల్లగుండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు రోహిత్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఎమ్మెల్యేకు శాలువా కప్పి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో భారీ పోలింగ్

**84.84 శాతం నమోదు,,,, ఎక్కువ శాతం యువకుల ఓట్లు,,, వికలాంగులు వృద్ధులు ఓటుహక్కు వినియోగం,,, ప్రశాంతంగా పేట పోలింగ్,,, భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసులు,,,,,,**

రామాయంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 11,,, రామాయంపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో బుధవారం ఉదయం నుండి ఓటర్లు తమ తమ పోలింగ్ బూత్లకు పరసతో ఓట్లు వినియోగించుకున్నారు వికలాంగులు వృద్ధులు నూతనంగా ఓటు వచ్చిన యువకులు పెద్ద ఎత్తున ఓటును పంచుకున్నారు మొత్తం మున్సిపల్ లో 11 11 0 వేల ఓట్లు పోలయ్యాయి ఇక్కడ కూడా వాగ్వాదాలు తోపులాటలు ఘర్షణలకు తావు లేకుండా పోలింగ్ ప్రశాంతతకు పోలీస్ అధికారులు మరియు పోలింగ్ అధికారులు ఎన్నికల అధికారులు బందోబస్తు మధ్యల విజయవంతంగా నిర్వహించామని తెలిపారుమున్సిపల్ పోలింగ్ ప్రశాంతంగా జరిగింది మొత్తం 84 .84 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి -ప్రజాస్వామ్య పండగలో బాగమైన నగర ఓటర్లకు అభినందనలు తెలిపిన దామోదర

**అందోలు, ఫిబ్రవరి11, (ప్రజా జ్యోతి):** అందోలు జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో మంత్రి దామోదర రాజనర్సింహ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందోల్ జోగిపేట మున్సిపాలిటీ 9వ వార్డు లోని 13 నంబర్ పోలింగ్ బూత్లో తన ఓటు హక్కును వినియో గించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వా మ్య పండుగలో భాగస్వాములు అయిన నగర ఓటర్లను అభినందిం చారు. బాధ్యత గల పౌరులుగా ఓటు హక్కును వినియోగించు కోవడం మన బాధ్యత అన్నారు. ఓటు హక్కు పౌరులకు రాజ్యాంగం ఇచ్చిన ఆయుధం అని, అభివృద్ధి కోసం.. మంచి పాలన కోసం.. ప్రతి ఓటు విలువైనదే అని ఆయన అన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సదాశివపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 11: మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తన ఓటు హక్కును వార్డులోని భాష్యం స్కూల్ పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్. మరియు పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సాతాను శ్రీశైలం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ జూటాహామీలతో గద్దెనెక్కి రెండున్నర సంవత్సరాలవుతున్న ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ప్రజలు ఎన్నికలు తాగిన బుద్ధి చెప్తారన్నారు. గత కేసిఆర్ ప్రభుత్వ ఆయాయంలోనే అభివృద్ధితోపాటు పేదల సంక్షేమ పథకాలను నూటికి నూరు శాతం అందజేయడం జరిగిందని ప్రజలు గమనిస్తున్నారని ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారు అన్నారు. పార్టీ అభ్యర్థులు అధిక సీట్లు సాధించి పురపాలక సంఘంపై గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు



**భాష్యం స్కూల్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్.**

## సిమెంట్ రోడ్డు ప్రారంభం పనులను ప్రారంభించిన స్థానిక సర్పంచ్ కోడి గంగారాం..

కల్హే ర్. ఫిబ్రవరి 11 ప్రజాజ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ వీధిలో నూతన సిమెంట్ రోడ్ పనులను భూమి పూజ నిర్వహించి స్థానిక సర్పంచ్ కోడి గంగారాం మరియు ఉప సర్పంచ్ పెరుమాళ్ళ మహేష్. వార్డ్ మెంబర్ సంజీవులు స్థానిక యూవ నాయకులు యువ. రియాజ్. నాగరాజ్ శ్రీనివాస్ మరియు ఉపాధి ఫీల్ అసిస్టెంట్ రఘువీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.






## విద్యార్థులను శ్రద్ధతో తల్లిదండ్రులు ప్రోత్సహించాలి... డీఈఓ విజయలక్ష్మి...

మనోహరాబాద్, ఫిబ్రవరి 11 ) ప్రజా జ్యోతి) విద్యార్థుల పట్ల తల్లి తండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మెదక్ డీఈఓ విజయలక్ష్మి అన్నారు. మనోహరబాద్ మండలం కల్లకల్ లో గల సెంట్ జాన్స్ స్కూల్ రెండవ అనువల్ డే సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా పాల్గొగా ప్రిన్సియాల్ మంజుల సత్యనారాయణ ఆమెకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వెనక బడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. అనంతరం చిన్నారుకు నృత్య ప్రదర్శన తో అలరించారు. ఎంఈఓ వెంకటస్వామి, మాజీ సర్పంచి నత్తి మల్లేష్ లావణ్య విద్యార్థుల తల్లితండ్రులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## సీఎంఏలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థికి వెల్లువెత్తిన అభినందనలు

## ప్రతి ఒక్కరు విద్య తోనే అభివృద్ధి : వడ్ల దయాసాగర్ చారి



రేగోడ్ ప్రజా జ్యోతి (ఫిబ్రవరి 11): రేగోడ్ మండల కేంద్రానికి చెందిన యువకుడు వడ్ల దయాసాగర్ ప్రతిష్టాత్మకమైన CMA (Certified Management Accountant) పరీక్షలో ఉత్తీర్ణత సాధించాడు. ఆయన విజయం స్థానిక యువతకు ఆదర్శప్రాయంగా నిలిచింది. దయాసాగర్ తన ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత విద్యను స్వగ్రామంలోనే పూర్తి చేసి, ఆదర్శ పాఠశాల రేగోడు లో ఇంటర్మీడియట్ విద్యను విజయవంతంగా పూర్తిచేశారు. చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి, క్రమశిక్షణ, లక్ష్యసాధనపై దృఢ సంకల్పం కలిగిన ఆయన, ఉన్నత చదువుల వైపు అడుగులు వేసి జహీూ వంటి కఠినమైన ప్రొఫెషనల్ కోర్సులో విజయం సాధించారు.

జహీూ కోర్స్ దేశవ్యాప్తంగా గౌరవనీయమైన అర్హతగా గుర్తింపు పొందింది. ఫైనాన్స్ మేనేజ్‌మెంట్, ఖర్చుల నియంత్రణ, కార్పొరేట్ ప్లానింగ్ వంటి రంగాల్లో నైపుణ్యాన్ని అందించే ఈ కోర్స్‌లో ఉత్తీర్ణత సాధించడం గర్వకారణం అని ఆయన ఉపాధ్యాయులు తెలిపారు.

దయాసాగర్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతంలో చదివినా పట్టుదలతో కృషి చేస్తే ఎలాంటి లక్ష్యాన్నైనా చేరుకోవచ్చు. యువత తమపై నమ్మకం పెంచుకుని కష్టపడి ముందుకు సాగాలి” అని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచండి

## హౌసింగ్ పీడీ మాణిక్యం



**అల్లాదుర్గం ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు లబ్ధిదారులు వేగవంతం చేసి పూర్తిచేసేలా చూడాలని మెదక్ హౌసింగ్ పిడి మాణిక్యం సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని ముస్లాపూర్, గడి పెద్దాపూర్ తో పాటు మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇండ్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి దశలవారీగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, బేస్మిట్ లెవెల్ పూర్తయ్యేసరికి లక్ష రూపాయలు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. నిర్మాణాలు పూర్తయిన ఇండ్ల వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు యాప్ లో అప్లోడ్ చేయాలని బిల్లులు సైతం వేగంగా వచ్చేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటి నిర్మాణానికి కావలసిన ఇసుక, స్టీల్, సిమెంట్, ప్రభుత్వం నిర్దేశించిన ప్రదేశాలలో తక్కువ ధరకే అందుబాటులో ఉంటాయని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్యోగం చేసుకోవాలని కోరారు. ఇందిరమ్మ నిర్మాణాలకు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మేస్త్రీలు ఇల్లు కట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని లబ్ధిదారులు అడిగి తెలుసుకున్నారు. ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిన ఇప్పటివరకు పని మొదలు పెట్టకపోతే వెంటనే మార్కోవట్ వేయించి పనులు ప్రారంభించేలా చూడాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి. ఈ ప్రసన్న, హౌసింగ్ ఏఈ షేక్ అబ్దుల్ అక్రమ్ తో పాటు ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఊహాల పల్లకిలలో పార్టీలు

## ఎవరిది ది మా వారికే,, మూడు పార్టీలలో చైర్మన్ జోష్,,,,

## ,, ఇంటెలిజెన్స్ రిపోర్ట్స్ కూడా ఖాదర్ చేయని పార్టీలు,,,,



, రామాయంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 11,,,, పది రోజుల ఆరాటం పార్టీల మధ్య పోరాటం డబ్బు సంచుల సంచారం ఓటుకు నోటు ప్రవాహం చేసిన పనుల మీద కాకుండా పెట్టిన డబ్బుల పెట్టుబడి గెలుపు అనుకొని కొన్ని పార్టీలు వాపును బలుపు చూచిఅనుకుంటున్నాయని పరిశీలకులు అంటున్నారు. రామాయంపేట రెండోసారి మున్సిపల్ ఎన్నికలు యుద్ధ రంగాన్ని మరిపించాయి ఒకప్పటి నుండి మరొక పార్టీకి నాయకు లు మార్పులు చేర్పులు జరిగాయి .తూచ్ అన్న అభ్యర్థిని తమ అభ్యర్థిగా కొన్ని పార్టీలు మార్చుకొని బ్రహ్మాస్త్రం అవుతుందని దాని ప్రయోగించి మున్సిపల్ పీఠం సాధించడం ఖాయమని బరిలోకి ప్రయోగించిన కేంద్రస్థాయి రాష్ట్రస్థాయి నాయకుల సమావేశాలు హామీలు వరాలు కురిపించాయి .కానీ ప్రజాక్షేత్రంలో రెండు చోట్ల రామాయంపేట సేవ చేసిన అభ్యర్థులను టార్గెట్ చేసి అత్యధిక డబ్బులు వెదజలిన ఆ రెండు స్థానాలు మాత్రం ప్రజలు గెలిపిస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి ఒక నిదర్శనమని పరిశీలకులు భావిస్తున్నారు. కొందరు అభ్యర్థులు కొత్తగా బరిలోకి దిగిన డబ్బే ఆయుధంగా ప్రజల ఓట్లను సంపాదించాలని భావించారు. కానీ ఎక్కడ ప్రజాస్వామ్యం కనిపించలేదు ప్రతి ఒక్క అభ్యర్థి ప్రజలను నమ్మించడానికి సేవ చేస్తామని కానీ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటామని కానీ హామీలు ఇవ్వలేకపోవడంతో పాటు అనేక రకమైన సామాన్య అసమ్మన్యమైన వాగ్దానాలను ప్రజల్లోకి వదిలారు. ఇటువంటి పరిస్థితుల్లో తప్పనిసరిగా సేవ చేసే అభ్యర్థులు కూడా డబ్బు తోపాటు ఓటర్లను ఆకర్షించడానికి విందులు వినోదాలు ఎంతో కొంత ధనలక్ష్మిని వెదజల్లడం కనిపించింది కొన్ని వార్డులలో డబ్బును మైమర్చి పంచడం జరిగిందని ప్రజలు అంటున్నారు. ఓట్లు బ్యాలెట్ పెట్టలో పడిన పార్టీలన్నీ ఆశల పల్లకిలో తెలియడం వ్యాఖ్యానించడం జరుగుతున్నది. ఉన్న 12 సీట్లలో ఒక పార్టీ తొమ్మిది గెలుస్తున్నానని మరో పార్టీ ఎనిమిది గెలుస్తున్నానని మరో పార్టీ ఐదు గెలుస్తున్నానని ఇలా ఉన్నవాడు లోనే అత్యధికంగా ఊహించుకోవడం ఆచారాన్ని గురి చేస్తున్నది ఇంటలిజెన్స్ రిపోర్ట్స్ కూడా ఇంత ఖచ్చితంగా చెప్పకపోవడం దానిని తమ తమ విజయాలు తద్యమని ప్రకటించుకోవడం బ్యాలెట్ పెట్టి తెరిచి ఫలితాలు వచ్చేవరకు వేచి చూద్దాం .